పోషకాహార కిట్ల పంపిణీ



కిట్లను అందజేస్తున్న జిల్లా టీబీ అధికారి శ్రీదేవి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయచంద్ర ఆధ్వర్యంలో సోమవారం క్షయ వ్యాధిగ్రస్తులకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా టీబీ అధికారి శ్రీదేవి సమక్షంలో పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హిమజ, వైద్య సిబ్బంది ఫాతిమా, రామకృష్ణ, వెంకన్న, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్: ఎల్లంపేట్ మున్సిపాలిటీ డబీల్‌పూర్‌కు చెందిన లబ్ధిదారు మంగమ్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. మంగమ్మ అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో రూ.21 వేల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరావు, నాయకులు విఘ్నేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, అక్రం ,శ్రీనివాస్‌గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి



వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మేడ్చల్: ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నాయకులు రావల్‌కోల్ సబ్ స్టేషన్ అధికారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో లోఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని. వర్షం, గాలులకు గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అవసరమైన చోట అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నరేష్, నాయకులు కోమురయ్య, పూజ, హకీం , అశోక్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న రైతులు

ఘట్‌కేసర్: రుణమాఫీ చేయాలని కోరుతూ రైతు రుణమాఫీ సాధన సమితి అధ్యక్షుడు గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 13వ రోజుకు చేరుకున్నాయి. బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌రావు, ప్రస్తుత అధ్యక్షుడు బస్వరాజ్, పోచారం మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్‌నాయక్ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు.

విద్యార్థి అదృశ్యం



సంజయ్

పోచారం: ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ రాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. రంగారెడ్డి జిల్లా, గాజులగూడ గ్రామానికి చెందిన ఎల్లకొండ సంజయ్ (19) వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటూ జోడిమెట్లలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈ నెల 15న ఇంటికి వెళ్తున్నట్లు రూమ్‌మేట్‌కు చెప్పి వెళ్లాడు. 15, 16 తేదీల్లో కాలేజీకి సంజయ్ రాలేదని తన తల్లిదండ్రులకు సమాచారం అందింది.తల్లిదండ్రులు ఫోన్ చేయగా సంజయ్ స్పందించలేదు. తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో అతడి కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో అతడి తండ్రి బక్కయ్య సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కొండంత ఆశతో..

ప్రజావాణిలో 95 ఫిర్యాదులు

- పండుగ వేళ కలెక్టరేట్‌లో రద్దీ
- అధిక సంఖ్యలో తరలి వచ్చిన ప్రజలు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

సాక్షి,మేడ్చల్ జిల్లా: దీర్ఘకాలికంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాగలవన్న కొండంత ఆశతో సోమవారం కలెక్టరేట్‌కు తరలి వచ్చిన ప్రజలు ,బస్తీలు, పురపాలికల్లోని పలు కాలనీ వాసులు , సంఘాలు ,అసోసియేషన్ల ప్రతినిధులు మహిళలు ప్రజావాణిలో 95 ఫిర్యాదులతో కూడిన వినతులను అందజేశారు. గతంలో పరిష్కారం కాని సమస్యలు కలెక్టర్ పరిష్కరించగలరన్న ధీమాతో తమ వినతులను జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తాకు సమర్పించటంతోపాటు తమ కష్టాలను చెప్పుకున్నారు. నిరుపేదలు వ్యక్తిగత సమస్యలతోపాటు సంక్షేమ పథకాలు ,ఉపాధి కల్పించాలంటూ.. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా, సామాజిక సంఘాలు, పట్టణ కమిటీలు, పార్టీల ప్రతినిధులు తమ ప్రాంత సమస్యలను విన్నవించారు.

పురపాలక, రెవెన్యూ శాఖలకు చెందినవే అధికం

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 95 ఫిర్యాదులు రాగా, ఇందులో రెవెన్యూ శాఖ,పురపాలక సంఘాలకు సంబంధించిన వినతులే అధికంగా ఉన్నాయి. రెవెన్యూ విభాగానికి సంబంధించి కలెక్టరేట్' డి'సెక్షన్‌లో పేరుకుపోయిన సమస్యలపై 19 ఫిర్యాదులు రాగా,' సి'సెక్షన్‌కు సంబంధించి నాలుగు ఫిర్యాదులు అందాయి. కీసర,మల్కాజిగిరి రెవెన్యూ డివిజన్లతోసహా శామీర్‌పేట, బాచుపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి ,కాప్రా, మేడిపల్లి, దుండిగల్ మండలాల తహసీల్దార్లకు సంబంధించిన సమస్యలపై 17 ఫిర్యాదులతో కూడిన వినతులు అందాయి.

పురపాలికల్లో ..

జిల్లాలో జీహెచ్ఎంసీ పరిధిలోని కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ మున్సిపల్ సర్కిళ్ల నుంచి తొమ్మిది ఫిర్యాదు రాగా, నాగారం, దుండిగల్, తూముకుంట, నిజాంపేట, దమ్మాయిగూడ, బోడుప్పల్ పురపాలక సంఘాలకు సంబంధించి 15 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా తూముకుంట నుంచి ఆరు ఫిర్యాదులు అందాయి. అక్రమ కట్టడాలు ,అవినీతి ,అక్రమాలు ,భూకబ్జాలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. జిల్లా వైద్యారోగ్యశాఖకు సంబంధించిన సమస్యలపై రెండు, విద్యాశాఖ రెండు, మైనింగ్ శాఖకు రెండు, గృహనిర్మాణ శాఖకు ఏడు, డీఆర్‌డీఏ2, లోకల్ బాడీస్‌కు సంబంధించిన సమస్యలపై 15 ఫిర్యాదులు అందాయి. మల్కాజిగిరి ,కీసర ఆర్డీఓ పరిధికి సంబంధించి 15 ఫిర్యాదులు వచ్చాయి

- గత ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు ,దరఖాస్తులపై సరైన సమీక్షలు లేకపోవటం, అధికారుల నిర్లక్ష్యం తదితర కారణాల నేపథ్యంలోనే మళ్లీ అవే సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ,అసైన్డ్ భూముల పరిరక్షణపై వినతులు సమర్పించారు.

వెంటనే పరిష్కరించాలి

జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చి సమస్యలు పరిష్కారం కాగలవన్న నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత వివిధ శాఖల జిల్లా అధికారులపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా(లోకల్‌బాడీ), విజయేందర్‌రెడ్డి(రెవెన్యూ) అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తిరస్కరించే దరఖాస్తుల సమాచారాన్ని సంబంధిత కారణాలతో అర్జీదారులకు తెలుపాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. వినతులపై చేపట్టిన చర్యల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో భద్రంగా పొందుపరచాలన్నారు.కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. – జిల్లా అదనపు కలెక్టర్లు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

కీసర: మునిసిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ నాయకులు బండారు నర్సింగ్ రావ్ అన్నారు. ఈ మేరకు సోమవారం నాగారం మున్సిపల్ వర్కర్స్ విస్తృత స్థాయి సమావేశం, మొదటి మహాసభను గోధుమ కుంట శివాలయం వద్ద నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బండారు నర్సింగ్‌రావు హాజరై మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులందరికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్.అశోక్, గడ్డం వెంకటేష్, ముక్కెర కృష్ణ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నాగారం మున్సిపల్ వర్కర్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బంగారు నర్సింగ్ రావు, ఉపాధ్యక్షుడిగా శ్రీను, జాన్‌మోషా, భాగ్యమ్మ, ప్రధాన కార్యదర్శిగా కట్ట జంగయ్య, సహాయ కార్యదర్శులుగా సీహెచ్.ఐలయ్య, అశ్విని, స్వామి, కోశాధికారిగా లలిత, సంయుక్త కార్యదర్శులుగా శ్రీకాంత్, నీరజ, శివ, కమిటీ సభ్యులుగా పోచయ్య, బిక్షపతి, సురేష్, మైసయ్య, పుష్పలత, పెంటమ్మ, అరుణలను ఎన్నుకున్నారు.

సమస్యలు పరిష్కరించండి సారూ..



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బండారి శ్రీనివాస్‌రెడ్డి

కీసర: కీసరలోని సుభాష్‌నగర్, సిద్దార్థనగర్, పలు కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పలు కాలనీల్లో వర్షానికి మట్టి రోడ్లు కొట్టుకుపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓపెన్ డ్రైనేజీ వల్ల దుర్వాసన, దోమల బెడదతో అవస్థలు పడుతున్నామన్నారు. అధికారులు జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు.

శాశ్వత పరిష్కారం చూపాలి



మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాలనీల వాసులు

నాగారంలో వరద ముంపు బాధితుల ధర్నా

కీసర: నాగారం మున్సిపాలిటీలో వరద కారణంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం 22 కాలనీల ప్రజలు నాగారం–కుషాయిగూడ ప్రధాన రహదారిపై ధర్నాకు చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కాలనీవాసులు మాట్లాడుతూ ఏటా వర్షా కాలంలో నాగారం మున్సిపల్ పరిధిలోని 22 కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. దమ్మాయిగూడ పైభాగం నుండి పెద్ద ఎత్తున వరద, మురుగునీరు తమ కాలనీలను ముంచెత్తుతుండటంతో ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొందన్నారు. విద్యార్థులు పాఠశాలకు కుడా వెళ్లలేకపోతున్నారని, వృద్ధులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. దోమలు, ఈగల బెడద తీవ్రం కావడంతో రోగాల బారిన పడుతున్నామన్నారు. వరదనీటిలో పాములు సైతం వస్తున్నాయన్నారు.తమ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీటిని రాంపల్లి చౌరస్తా నుండి ప్రధాన రహదారి గుండా నాగారం పెద్ద కప్పులో కలిపేలా పైప్‌లైన్ పనులు చేపట్టాలని అప్పుడే ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కూడా ధర్నా నిర్వహించి తమ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



వీధులు శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

కీసర: వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల (జాతీయ సేవా పథకం) ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ఆధ్వర్యంలో సోమవారం చీర్యాలలో స్వచ్ఛభారత్, యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–2 అధికారి డాక్టర్ ఎల్.మహేష్, లయన్ ఏలూరి సుధాకర్, లయన్ టి.నైనా దేవి, చీర్యాల గ్రామవాసులు తిరుమల్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, బాలరాజుయాదవ్, జంగారెడ్డి, హన్మంత్ రెడ్డి, నర్సింహరావు, ఈఈ దుర్గా తదితరులు పాల్గొన్నారు.

చెత్త వేసినందుకు జరిమానా



జరిమానా విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్

మేడ్చల్: ప్రైవేట్ హాస్టల్ నుండి వెలువడిన చెత్తను ఆరుబయట పారబోసినందుకు హాస్టల్ నిర్వాహకులకు మేడ్చల్ మున్సిపల్ అధికారులు రూ.15వేల జరిమానా విధించారు. పట్టణంలోని వేణు బాయ్స్ హాస్టల్ నిర్వాహకులు చెత్తను బయట వేసి అక్కడే కాలుస్తుండగా మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి,శానిటరి ఇన్‌స్పెక్టర్ రాంచందర్ అక్కడికి వెళ్లి రూ.15వేల జరిమానా విధించారు. చెత్తను చెత్త బండ్లలో వేయకుండా బయట పారబోసి కాలుస్తే తగిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

బాలికలకు నాణ్యమైన విద్య అందించాలి



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఈశ్వరీబాయి

పోచారం: సమాజంలో బాలికలకు రక్షణ కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి అన్నారు. సోమవారం అన్నోజిగూడలోని కమ్యూనిటీ హాల్‌లో 'కూతుళ్ల భద్రత – కూతుళ్ల విద్య' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాలికలపై వేధింపులను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనంతరం బాలికలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ సెక్రటరీ పద్మజ, షీటీమ్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించాలి

జవహర్‌నగర్: ఆశావర్కర్లకు ఆన్‌లైన్ విధులు చేయించకూడదని, పనిభారం తగ్గించాలని ఆశావర్కర్స్ సీఐటీయూ యూనియన్ నాయకులు అన్నారు. ఆశావర్కర్లకు ఆన్‌లైన్ పనిభారాన్ని నిరసిస్తూ జవహర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సోమవారం ఆశావర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఆశాలతో ఆన్‌లైన్ పని చేయిస్తున్నారన్నారు. సర్వేల పేరుతో ఆశాలను ఇబ్బందులు పెట్టడమే కాకుండా ఆన్‌లైన్ అంటూ మరో పనిచెప్పడం తగదన్నారు. ఈ ఆన్‌లైన్ వర్క్ చేయకపోతే విధుల నుంచి తొలగిస్తామని, జీతాలు వేయమని అధికారులు బెదిరిస్తున్నారన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు డిమండ్ చేశారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయండి

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్‌లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కొందరు వ్యక్తులు దొడ్డిదారిలో కమిటీని ఏర్పాటు చేసుకొని అక్రమంగా మెయింటెనెన్స్ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారని కాలనీకి చెందిన రాజేష్ కుమార్, సయ్యద్ యాసీన్, ముస్తాక్ తదితరులు ఆరోపించారు. సోమవారం వారు మాట్లాడుతూ.. ఉప్పలమ్మ గుడి నిర్మాణం పేరుతో కాలనీవాసులపై కమిటీ సభ్యులు చందాల భారం మోపుతున్నారన్నారు. సదుపాయాలు కల్పిస్తామని, కరెంట్ మీటర్ల కోసమని, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్, పైప్‌లైన్లు పగిలిపోయాయని కారణాలు చూపుతూ గృహ యజమానుల వద్ద డబ్బు వసూలు చేస్తున్నారన్నారు. కాలనీలో 720 మంది లబ్ధిదారులు ఉన్నారని, అందరినీ సంప్రదించకుండా కేవలం 60 మంది కలిసి ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న కమిటీని రద్దు చేయాలని కోర్టును ఆశ్రయించగా సొసైటీ సభ్యులను వచ్చే నెల 6న కోర్టులో హాజరు పరచాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించిందన్నారు.

నాలా సమస్యను పరిష్కరించండి

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని జోడిమెట్ల చౌరస్తా వద్ద నాలా ముంచెత్తుతున్నందున ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు అన్నారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఇరిగేషన్ ఏఈ పరమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అందుకు ఈఈ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నాయకులు సామల బుచ్చిరెడ్డి, దాసరి శంకర్, సామల సందీప్‌రెడ్డి, గవ్వల రాములు, ఆకిటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి

పోచారం: కొర్రెముల్‌లోని సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి సాయితేజ ఆదివారం అర్ధరాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో సోమవారం విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. సీనియర్ విద్యార్థి వేధింపులు తాళలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని కుటుంబాన్ని కాలేజీ యాజమాన్యం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు దిగిన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి మృతి ఘటన తమ కళాశాల బయట జరిగిందని, ఈ ఘటనకు కళాశాలకు ఎటువంటి సంబంధంలేదని యాజమాన్యం పేర్కొంది.



గడిమైసమ్మ ఆలయంలో..



గాయత్రీ ఆలయంలో..



పూడూర్‌లో..

బాలా త్రిపుర సుందరీ నమోస్తుతే..

ఘనంగా దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం
తొలిరోజు త్రిపురసుందరిగా..

మేడ్చల్ జోన్ బృందం: విజయ దశమిని పురస్కరించుకుని జిల్లాలో దేవీ శన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పలు ఆలయాల్లో తొలిరోజు అమ్మవారిని బాలా త్రిపురసుందరిగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ ఆలయంలో భక్తులు భవానీ దీక్షలు స్వీకరించారు.



ఘట్‌కేసర్‌లో..



ఎన్ఎఫ్‌సీనగర్‌లో..



ఘట్‌కేసర్ గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో..

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII ఆఫ్ 1951 క్రింద స్థాపించబడినది)
హైదరాబాద్ బ్రాంచ్

స్వాధీనతా ప్రకటన
(అనుబంధం IV చట్టం - రూల్ - 8(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్, అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్‌తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 19.06.2025 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి. రుణగ్రహీత/హామీదారులు M/s. తవీష కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నం.19/AA, కొకపేట్ గ్రామం, అల్వాల్ మున్సిపాలిటీ, మల్కాజ్‌గిరి మం., మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా వారిని మరియు ఆస్తుల యజమాని/ హామీదారులను సదరు నోటీసులో తెలిపిన మొత్తం 31.05.2025 నాటికి రూ.2,22,76,517/- (రెండు కోట్ల ఇరవై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత/హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు 20 సెప్టెంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు/ఆస్తుల యజమానులకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తులతో ఎలాంటి వ్యవహారము జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీతను/ఆస్తుల యజమానులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో ఏదేని వ్యవహారమునైనా 31.05.2025 నాటికి మొత్తం రూ.2,22,76,517/- మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, హైదరాబాద్ బ్రాంచ్ చార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరణ:

కస్టమర్ దారు / హామీదారు పేరు	అదనపు సెక్యూరిటీగా ఆఫర్ చేయబడిన ఆస్తి వివరాలు
శ్రీమతి అన్నెడ వనిత రెడ్డి	మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి, GHMC అల్వాల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్ వద్దగల సర్వే నం.లు 112 P, 168 P, 169, 170, 172, 173, 174 & 175 లోని ప్లాట్ నం.లు 77 (పార్ట్) మరియు 78 పై 608.23 చ.గజాల మొత్తంలో 36.56 చ.గజాల విస్తీర్ణపు UDS భూమితో కలిపి ఒక కార్ పార్కింగ్‌తో పాటు 1085 చ.అ.ల సూపర్ బిల్ట్ ఏరియాతో బ్లాక్-A' లో "తవీష ఎలైట్-A" లోని నాల్గవ అంతస్తులో సెమీ-ఫర్నిష్డ్ ఫ్లాట్ నం. 402.
శ్రీమతి అన్నెడ వనిత రెడ్డి	మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి, GHMC అల్వాల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్ వద్ద గల సర్వే నం. 112P, 168P, 169, 170, 172, 173, 174 & 175 లోని ప్లాట్ నం.లు 74,75,76 మరియు 77 (పార్ట్) పై 740.77 చ.గజాల మొత్తంలో 49.85 చ.గజాల విస్తీర్ణపు UDS భూమితో కలిపి ఒక కార్ పార్కింగ్‌తో పాటు 1240 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో బ్లాక్-B లో "తవీష ఎలైట్-B" లోని మొదటి అంతస్తులో సెమీ-ఫర్నిష్డ్ ఫ్లాట్ నం. 101.
శ్రీమతి అన్నెడ వనిత రెడ్డి	మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి, GHMC అల్వాల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్ వద్ద గల సర్వే నం. 112P, 168P, 169, 170, 172, 173, 174 & 175 లోని ప్లాట్ నం.లు 74,75,76 మరియు 77 పై 740.77.23 చ.గజాల మొత్తంలో 49.65 చ.గజాల విస్తీర్ణపు UDS భూమితో కలిపి ఒక కార్ పార్కింగ్‌తో పాటు 1240 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో బ్లాక్-B లో "తవీష ఎలైట్-B" లోని ఐదవ అంతస్తులో సెమీ-ఫర్నిష్డ్ ఫ్లాట్ నం. 501.
శ్రీ ఈశ్వరప్ప వినయ్‌యాదవ్ మరియు శ్రీమతి ఈశ్వరప్ప సంధ్యారాణి	మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి, GHMC అల్వాల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్ వద్దగల సర్వే నం.లు 112 P, 168 P, 169, 170, 172, 173, 174 & 175 లోని ప్లాట్ నం.లు 77 (పార్ట్) మరియు 78 పై 608.23 చ.గజాల మొత్తంలో 36.56 చ.గజాల విస్తీర్ణపు UDS భూమితో కలిపి ఒక కార్ పార్కింగ్‌తో పాటు 1085 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో బ్లాక్-A' లో "తవీష ఎలైట్-A" లోని నాల్గవ అంతస్తులో సెమీ-ఫర్నిష్డ్ ఫ్లాట్ నం. 401.
M/s. తవీష కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు దాని మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ అన్నెడ శ్రీనివాస్‌రెడ్డి	మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి, GHMC అల్వాల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్ వద్దగల సర్వే నం.లు 112 P, 168 P, 169, 170, 172, 173, 174 & 175 లోని ప్లాట్ నం.లు 77 (పార్ట్) మరియు 78 పై 608.23 చ.గజాల మొత్తంలో 36.56 చ.గజాల విస్తీర్ణపు UDS భూమితో కలిపి ఒక కార్ పార్కింగ్‌తో పాటు 1085 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో బ్లాక్-A' లో "తవీష ఎలైట్-A" లోని మొదటి అంతస్తులో సెమీ-ఫర్నిష్డ్ ఫ్లాట్ నం. 102

ప్రదేశం:హైదరాబాద్
తేది: 20.09.2025

సం/- అధీకృత అధికారి
(ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్)

గ్రౌండ్ ఫ్లోర్ 5-9-194, చిరాగ్ అలీ లేన్, పి.బి.నం: 165, హైదరాబాద్ - 500001.
ల్యాండ్ లైన్ :(040) - 23204106, సెల్ : 9618888491
ఫ్యాక్స్ :(040)-23202972.
ఇ-మెయిల్: hyd-general@tgsfc.in, https://esfc.telangana.gov.in

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220387